TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

సంపుటి : 01 సంచిక : 269 | మంగళవారం , జూన్ 3, 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

**విలేఖరులు కావలెను...**

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

# 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

## తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు





- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న వ్యవస్థలు
- ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం
- రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు.
- దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం
- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం
- హామీ ఇచ్చిన మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ
- భూమాతతో ధరణి బాధలను దూరం చేశాం
- సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ
- వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- తెలంగాణ అవతరణ దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూన్2 :**

తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడం లో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే తెలంగాణ రైజింగ్-2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.

మిగతాది 2లో



# జూన్ 11న కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్

హైదరాబాద్:
కాళేశ్వరం కమిషన్ ముందుకు విచారణకు హాజరయ్యేందుకు సిద్ధమయ్యారు మాజీ సీఎం కేసీఆర్. జూన్ 5న హాజరు కావాలని కమిషన్ నోటీసులు పంపిన విషయం తెలసిందే. అయితే విచారణకు హాజరు కావడానికి సమయం కావాలని కమిషన్ ను కోరారు కేసీఆర్. జూన్ 11న హాజరవుతానని, అంత వరకు సమయం ఇవ్వాలని కోరారు.

2 లో



# నోటీస్ కాదు.. నన్ను సస్పెండ్ చేయండి: ఎమ్మెల్యే రాజాసింగ్

హైదరాబాద్:
ఇటీవల కాలంలో బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై పెదవి విరుస్తూ వస్తున్న గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్.. మరోసారి తన అసంతృప్తి వెళ్లగక్కారు. ప్రధానంగా నిన్న(ఆదివారం) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వర్క్ షాపుకు రాజాసింగ్ దూరంగా ఉన్నారు.



# ఆగస్టు 15 నాటికి భూసమస్యలు పరిష్కరిస్తాం: పొంగులేటి

జనగామ:
ఆగస్టు 15 నాటికి భూసమస్యలు పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పాలకుర్తిలో పర్యటిస్తున్న ఆయన భూసమస్యలపై మాట్లాడారు. భూభారతితో రెవెన్యూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. “జూన్ 3 నుంచి ఈ నెల 20 వరకు అధికారులే ప్రజల వద్దకు వస్తారు. రెవెన్యూ వ్యవస్థ గ్రామాలకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తుంది. అన్ని మండలాల్లో శిక్షణ ఇచ్చిన సర్వేయర్లతో సర్వే నిర్వహిస్తాం. ఇళ్లు ఇచ్చే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తాం”అని మంత్రి తెలిపారు.



# పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా

### - హరీష్ రావుకు పిసిసి చీఫ్ సవాల్

హైదరాబాద్,జూన్2:
బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై చర్చకు రావాలని మాజీ మంత్రి హరీష్ రావును టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు సవాల్ విసిరారు.

2 లో



# బీసీ కులగణన దేశానికి ఆదర్శం

### - అవతరణోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట,జూన్2:**
బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. జూన్2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్దిపేట పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీ-శ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ- ఏర్పాటు- చేస్తున్నామని ప్రకటించారు.

# గత పదేళ్లలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు: కిషన్‌రెడ్డి



హైదరాబాద్:
ఎంతో మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.“తెలంగాణ ఉద్యమం అహింసా పద్ధతిలో సాగింది. ఉద్యమంలో భాజపా కీలక పాత్ర పోషించింది. తెలంగాణకు అనుకూలమని అందరికంటే ముందు నిర్ణయం తీసుకున్న పార్టీ మాది. తెలంగాణ వచ్చాక నీళ్ల పేరుతో నిధుల దోపిడీ జరిగింది. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత భావించింది. కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయి కానీ.. యువతకు రాలేదు. ఏ ఆకాంక్షల కోసం ప్రజలు పోరాడారో గత పదేళ్లలో అవి నెరవేరలేదు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ ఇవాళ రూ.10 లక్షల కోట్ల అప్పుల్లోకి వెళ్లింది” అని కిషన్‌రెడ్డి అన్నారు.

# మిల్లా మాగిపై అసభ్య ప్రవర్తన ఆ ముగ్గురి పనేనా? ఇంతకీ ఎవరా ముగ్గురు?



,హైదరాబాద్:
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మిస్‌వరల్డ్ పోటీలపై మాజీ మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై హరీష్ రావు తెలంగాణ భవన్‌లో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీలపై మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలపై హరీష్ రావు స్పందిస్తూ.. అందాల పోటీలు నిర్వహించడం రాక కాంగ్రెస్ నేతలు తెలంగాణ పరువు తీశారని అన్నారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఎంపీ, కార్పొరేషన్ ఛైర్మన్, ఐఏఎస్ అధికారి మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ పట్ల అసభ్యకరంగా,అభ్యంతరకరంగా ప్రవర్తించారని వార్తలొస్తున్నాయని అన్నారు. ఆ ముగ్గురు కారణంగా మిస్ ఇంగ్లండ్ అందాల పోటీల్లో పాల్గొనకుండా వెళ్లిపోయారని ఆరోపించారు. రేవంత్‌కు చిత్త శుద్ది ఉంటే ఆ సీసీటీవీ ఫుటేజీ భయటపెట్టాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా.. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే తమ ప్రభుత్వం లక్ష్యమని వ్యాఖ్యానించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఆడబిడ్డలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని గుర్తుచేశారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంలో రైతులకు ఉపయోగపడేలా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ధరణి కొందరికి చుట్టమైతే.. భూభారతి ప్రజలకు రక్షణ చట్టమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు- మహిళా శక్తి క్యాంటీ-న్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్‌లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ- పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశామని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ఆలోచన చేశాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్,200యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్శిటీ లకు వీసీలను నియమించాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తు న్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు- చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, ఐఈ సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నాం. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూ ఆర్ కోడ్‌తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేయాలని నిర్ణయించాం. వారికి ప్రతీ సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ వివరాలతో పాటు- పూర్తి వివరాలను ఆ కార్డులో పొందుపరుస్తాం. రాష్ట్రంలో మహిళలు మహాలక్ష్మిలా మారి సగర్వంగా నిలబడాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రానికి రైతే వెన్నెముక. అందుకే రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం. కేవలం ఎనిమిది నెలల్లో 25లక్షల, 35వేల,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు- రుణమాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం. రూ.15,333 కోట్లతో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టు-బడి సాయాన్ని ఎకరాకు రూ.12వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటు-ంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నాం. వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు- సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా రాష్ట్రంలో సన్నధాన్యం దిగుబడి భారీగా పెరిగింది. దీంతో 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచింది. పెరిగిన ధాన్యం ఉత్పత్తికి తగినట్టుగా రాష్ట్రవ్యాప్తంగా 8వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేశాం. రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులు దళారుల బారిన పడకుండా చూస్తున్నాం. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి-2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూహక్కుల రికార్డులు పక్కాగా నిర్వహించి, భూ యజమానులకు భరోసా కల్పిస్తున్నాం. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నాం అన్నారు. యువతే మన భవిష్యత్తు... అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన16 నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించాం. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించాం. అంతర్జాతీయ పెట్టు-బడులు రావడంతో ప్రైవేట్ రంగంలో లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. వైద్యరంగంలో, పోలీస్, నీటిపారుదల, సింగరేణి కాలరీస్, ఇలా వివిధ రంగాల్లో ఖాళీలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్నాం. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు- చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాల్లో ప్రక్షాళనకు విప్లవాత్మక చర్యలు తీసుకున్నాం. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని మేం విశ్వసించాం. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంచేందుకు విద్యా కమిషన్‌ను నియమించాం. మెరుగైన విద్య వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని కమిషన్‌ను ఆదేశించాం. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీ స్కూల్ విధానం తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నాం. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్‌లో మెస్ చార్జీల సమస్యను పరిష్కరించాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా డైట్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో చదువుకునేలా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. తొలి దశలో రూ.11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టాం అని వివరించారు. రాష్ట్రంలోని ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటు-న్నాం. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా ఆస్పత్రికి పూర్వ వైభవం తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఇందుకోసం 30 ఎకరాల్లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి భవనాలను నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నాం. రిజర్వేషన్లు పెంచి బలహీన వర్గాల వారికి అండగా నిలవాలన్నదే ప్రజా ప్రభుత్వ విధానం. బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకున్నాం. కులగణన ద్వారా దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపాం. శాస్త్రీయంగా కులగణన నిర్వహించింది. బీసీల లెక్క 50.36 శాతంగా తేల్చాం. దానికి అనుగుణంగా బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే నిర్ణయం తీసుకున్నాం. శాసనసభ, శాసన మండలిలో బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించు కున్నాం. తెలంగాణ బాటలోనే కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టేందుకు సిద్ధమైంది. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై మా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టు-కుంది. ఎస్సీ ఉప కులాను మూడు గ్రూపులుగా విభజించి చట్టబద్ధత కల్పించాం. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 4 వ తేదీని తెలంగాణ సోషల్ జస్టిస్ డేగా జరపాలని నిర్ణయించాం అని అన్నారు. సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేసి పేదలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇండ్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తున్నాం. రూ.22,500 కోట్లతో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. నిజమైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తున్నాం. ఎంపిక చేసిన కొంతమందికి తొలి దశలో లక్ష రూపాయలు చెల్లించాం. మే 20 నాటికి 5,364 ఇందిరమ్మ లబ్ధిదారులకు రూ.53కోట్ల 64లక్షలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశాం. పేదల ఆకలి తీర్చడమే కాదు, వారు ఆత్మగౌరవంతో జీవించేలా సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించాం. సంక్షేమ పథకాల చరిత్రలో సన్నబియ్యం ఒక ట్రెండ్ సెట్టర్. తెలంగాణలో మూడు కోట్ల మంది సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఇది విప్లవాత్మక మార్పు. ఖమ్మం జిల్లా సారపాకలో స్వయంగా నేను సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేశా. ఆ రోజు వారి కళ్లలో చూసిన ఆనందం నా గుండెల్లో ఎప్పటికీ నిలిపోతుంది. పెట్టు-బడులకు గమ్యస్థానంగా తెలంగాణను తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. దావోస్, సింగపూర్, జపాన్ లాంటి దేశాల్లో పర్యటించి ఇప్పటి వరకు రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఐటీ దిగ్గజాలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, హెచ్.సీ.ఎల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్‌లో తమ సంస్థలను విస్తరిస్తున్నాయి. తెలంగాణ రైజింగ్‌లో ఇదొక తొలి మెట్టు అని వివరించారు. ప్రపంచ దేశాల నగరాలకు ధీటుగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొంది స్తున్నట్లు వెల్లడించారు. మూసీ నదికి పూర్వ వైభవం తెచ్చేందుకు మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును చేపడుతున్నాం. బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ సరోవర్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీని నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఏఐ సిటీ-, స్పోర్ట్స్ సిటీ, ఫార్మా సిటీలతో పాటు లైఫ్ సైన్సెస్, హెల్త్ సిటీలను ఏర్పాటు- చేస్తాం. ఇందుకోసం ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు- చేశాం.రాష్ట్రంలో మౌలిక సదుపాయాల్లో భాగంగా విమానాశ్రయాల సంఖ్యను పెంచుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే వరంగల్ మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణకు అన్ని అనుమతులు సాధించాం. హైదరాబాద్ నగర అభివృద్ధి లక్ష్యంగా దాదాపు రూ. 18వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాం.రీజనల్ రింగ్ రోడ్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు నిర్మించ బోతున్నామని అన్నారు. రీజనల్ రైల్‌తో పాటు మెట్రో రైల్ విస్తరణ చేపడుతున్నాం. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూ.24వేల కోట్లతో మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రాజెక్టును చేపడుతున్నాం అని సిఎం వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖను మరింత పటిష్టపరిచాం. డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపేందుకు చర్యలు తీసుకున్నాం. ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025 ప్రకారం దేశంలోనే తెలంగాణ పోలీస్ నెంబర్‌వన్‌గా నిలిచింది. హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి దుబాయ్‌లో అంతర్జాతీయ అవార్డు లభించింది. ఇది మనకు ఎంతో గర్వకారణం. దేశ రక్షణ, సమగ్రత విషయంలో రాజకీయాలకు అతీతంగా మద్దతుగా నిలుస్తున్నాం. పహల్గామ్ దాడుల ఘటనలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందించిన అలీన విధాన స్ఫూర్తితో ప్రపంచం ఎదుర్కొంటు-న్న అనేక సమస్యలపై సమ్మిట్‌లో చర్చించాం. భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్‌ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాం. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీ-లకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. 2047 నాటికి భారతదేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, నగరపోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## టీయూసీఐ నూతన జిల్లా కార్యవర్గాన్ని కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### - జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎం.నరేందర్, ఎం.సుధాకర్








**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 02 :**
ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) జిల్లా ప్రథమ మహాసభ జయప్రదంగా ముగిసింది. ఈ సందర్భంగా టీయుసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ టీయుసీఐ జిల్లా మహాసభలో గత పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించుకున్నామన్నారు. మహాసభలో పలు తీర్మానాలను చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. పని గంటల పెంపుదల నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో టీయూసీఐ నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు.

### టీయూసీఐ జిల్లా నూతన కార్యవర్గం:-

అధ్యక్షుడిగా ఎం.నరేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎం.సుధాకర్ ఉపాధ్యక్షులుగా ఎం. వెంకన్న, డి.రాజేశ్వర్ సహాయ కార్యదర్శులుగా బి. మల్లేష్, డి. కిషన్ కోశాధికారిగా పి.సాయన్న కార్యవర్గ సభ్యులుగా మురళి, లక్ష్మణ్, రాజేశ్వర్, కిరణ్, లక్ష్మి, రెహానా, ఫాతిమా, లింగం, రవి, గంగాధర్, మక్కన్న మరియు 07 కో ఆప్షన్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. నూతన కార్యవర్గంతో టీయూసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం ప్రతిజ్ఞ చేయించారు.

## పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా

మొదటిపేజీ తరువాయి

సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని హరీష్ రావును ఉద్దేశించి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించలేదు అనే మాట నిజమా అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు విలువ తగ్గించిన విధానాన్ని కంచె చేను మేసినట్లుగా ఉందని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. అలాగే, హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ భేటీ- అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేస్తూ, ఈ సమావేశంపై మా వద్ద స్పష్టమైన సమాచారం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉందన్న అభియోగాలపై స్పష్టత కోరుతూ, ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలకు ముందు హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గౌడ్ ఘాటు విమర్శలు చేశారు. రూ. 1.20 లక్షల కోట్లను ఖర్చు పెట్టిన కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరానికి అయినా నీరు వచ్చిందా? అని ప్రశ్నిస్తూ, కాళేశ్వరం కూళేశ్వరం అయిందని అంటూ ఎద్దేవా చేశారు. అంతేకాక, హరీష్ రావు రాజకీయ భవిష్యత్తుపై సె-టైర్లు వేస్తూ - 'నాలుగు ముక్కలాటలో ఏ పార్టీ తరఫున పోటీ- చేస్తావ్ హరీశ్ రావూ అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, బీజేపీల మధ్య నడుస్తున్న రాజకీయ నాటకాలను ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

## జూన్ 11న కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్

మొదటిపేజీ తరువాయి

మరోవైపు కాళేశ్వరం కమిషన్ ముందుకు మాజీ మంత్రి హరీష్ రావు జూన్ 9న హాజరుకానున్నారు. ఆయన ఇరేగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఆరోపణలు రావడంతో నోటీసులు జారీ చేసింది కమిషన్. అయితే ఈ నోటీసులపై వివరణ ఇవ్వనున్నారు మాజీ మంత్రి హరీష్ రావు. హరీష్ రావు 9న హాజరైన తర్వాత 11న హాజరుకావాలని కేసీఆర్ నిర్ణయించుకున్నారు. హరీష్ ను ఎలాంటి ప్రశ్నలు అడగనున్నారో తెలుసుకుని అధ్యయనం చేసి వెళ్లాలని భావిస్తున్నారు. ఇప్పటికే కమిషన్ ముందు హాజరు కావలని నిర్ణయించుకున్న కేసీర్.. ప్రాజెక్టు ప్రారంభం నుంచి పూర్తైనంత వరకు అన్ని వివరాలపై అధ్యయనం చేస్తున్నారు.ఈ క్రమంలో ఇప్పటికే ఎర్రవల్లి ఫామ్ హౌజ్ లో కేసీఆర్ ను కేటీఆర్, హరీష్ రావు ఇటీవలే వరుసగా కలిసి చర్చించారు. అప్పటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావుతో సుదీర్ఘ మంతనాలు జరిపారు కేసీఆర్. ప్రాజెక్టు వివరాలు, కమిషన్ అడిగే ప్రశ్నలు మొదలైన కీలక అంశాలపై ఈ మధ్యే చర్చించారు.హరీష్ రావు కమిషన్ ముందు హాజరయ్యాక మరోసారి కేసీఆర్ ఆయనను కలవనున్నారు. కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ జరుగుతున్న విధానాన్ని ఇద్దరు చర్చించనున్నారు. ఆ తర్వాత 11వ తేదీని కమిషన్ ముందుకు వెళ్లాని భావిస్తున్నారు మాజీ సీఎం కేసీఆర్.

## విశ్వవేదికపై అగ్రగామిగా తెలంగాణ

### - అవతరణ దినోత్సవంలో శ్రీధర్ బాబు

**కరీంనగర్,జూన్2 :**
విశ్వవేదికపై తెలంగాణను అగ్రగామిగా నిలబెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జాతీయ జెండాను మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తున్నామని ప్రకటించారు. తెలంగాణకి వేల కోట్ల పెట్టు-బడులు సాధిస్తున్నామని చెప్పారు.



హైదరాబాద్ వేదికగా గ్లోబల్ ఈవెంట్స్‌ను నిర్వహించామని తెలిపారు. భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాజకీయం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. తెలంగాణలో ఇతర పార్టీలకి మనుగడ లేదని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల డ్రామాను ప్రజలు చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని కవిత చెప్పిందని గుర్తుచేశారు. తమకు బలమైన నాయకత్వం ఉందని స్పష్టం చేశారు. ఎవరు కుట్రలు చేస్తున్నారో బీఆర్ఎస్, బీజేపీ నేతలు తేల్చుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు







### - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 02**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా విశదపరిచారు. ఈ వేడుకల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఎఫ్ఓ వికాస్ మీనా, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. జిల్లా బాలభవన్, ఇతర డాన్స్ అకాడమీల కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. పేరిణి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా బాలభవన్ చిన్నారులు తల్లి భారతి వందనం గీతంపై నృత్య ప్రదర్శనతో పాటు ఆత్మ రక్షణ ఆవశ్యకతను చాటుతూ కర్రసాము విద్యను ప్రదర్శించారు. సతీష్ డ్యాన్స్ మాస్టర్ నేతృత్వంలో శివా ఆర్ట్స్ కళాకారులు పేరిణి నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. సిద్దార్థ కళాక్షేత్రం విద్యార్థులు శివస్తోత్రం పై సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. శివాని నాట్యాలయం చిన్నారులు గిరిజన సంస్కృతిని చాటేలా లంబాడా నృత్యంతో తమ ప్రతిభను చాటుకున్నారు. చైర్మన్ అనిల్ ఈరవత్రి, కలెక్టర్, సీ,పీ, ఇతర అధికారులు కళాకారుల వద్దకు వెళ్లి వారిని అభినందించి జ్ఞాపికలు బహూకరించారు. కాగా, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. బీసీ సంక్షేమ శాఖ, గృహ నిర్మాణం, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పౌర సరఫరాలు, వైద్యారోగ్యం, అగ్నిమాపక, రవాణా శాఖల శకటాలు పోటాపోటీగా ప్రదర్శనలో పాల్గొన్నాయి. రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తూ నిరంతర నిఘా కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన డ్రోన్ వ్యవస్థను పరిచయం చేస్తూ ప్రయోగాత్మకంగా పనితీరును ప్రదర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, అటవీ, పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, ఫిషరీస్, విద్యా శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథితో కలిసి కలెక్టర్ ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించారు. రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు.

**జెడ్పీ కార్యాలయంలో పతాకావిష్కరణ గావించిన కలెక్టర్ :-**
రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెడ్పీ సీఈఓ సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు :-**
జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల అమరవీరుల స్మారక స్థూపం వద్ద రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించు కున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని చైర్మన్ అనిల్ ఈరవత్రి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు.

# ఇంటర్‌లో రాష్ట్ర ఫస్ట్ ర్యాంకు సాధించిన శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన రూరల్ ఎమ్మెల్యే



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 02 :**
డిచ్పల్లి మండలంలోని సుద్దులం గ్రామానికి చెందిన తినేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటర్ మొదటి సంవత్సరంలో 468 మార్కులతో (మొత్తం 470లో) రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించి గ్రామానికి, జిల్లాకు గౌరవం తీసుకువచ్చారు. ఈ సందర్భంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిని శాలువా కప్పి సన్మానించి అభినందించారు. అలాగే ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరాలలో రాష్ట్రస్థాయి ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తినేటి లక్ష్మణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షల అంబులెన్స్ ప్రారంభం



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 02 :**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లోని ఎయిడ్స్ కంట్రోల్ యూనిట్, టీబీ నియంత్రణ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షల వాహనాన్ని తెలంగాణ రాష్ట్ర ఖనిజా అభివృద్ధి సంస్థ చైర్మన్, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ఈరవత్రి అనిల్ కుమార్ , జిల్లా కలెక్టర్,రాజీవ్ గాంధీ హనుమంతు, కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య కలిసి ప్రారంభించారు. ఈ మొబైల్ వ్యాన్ వివిధ వ్యాధులపై అవగాహన కల్పించడమే కాకుండా, అంటువ్యాధులు కానటువంటి బి.పి, షుగర్, లాంటి వాటికీ అలాగే అంటువ్యాధులు అయిన టిబి ( క్షయ), హైపటైటిస్ బి %డ% సి, హె.చ్.ఐ.వి మరియు సుఖవ్యాధులు లాంటి జబ్బులకు సంబంధించిన వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేస్తారు. ఈ వాహనం జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని గ్రామాలలో పర్యటిస్తుంది. వీటితో పాటు క్షయ లక్షణాలు ఉన్నవారికి క్షయ పరీక్షలు, ఛాతి ఎక్స రే చేయడం జరుగు తుంది, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకో వాలి ఆరోగ్యాధికారిణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి రాజశ్రీ, జిల్లా టిబి నియంత్రణ అధికారులు పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### - జాతీయ జెండా ఆవిష్కరించిన సిద్ధయ్య

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 02**
నిజామాబాద్ నగరంలోని మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి దివ్యాంగ పాఠశాలలు , హెచ్ఐవి నివారణ కార్యక్రమంల సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. జాతీయ జెండాను ఎగురవేసి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్, కార్యదర్శి, ఎస్.సిద్దయ్య పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఎందరో వ్యక్తులు ప్రాణం చేశారని దీని కొరకు 1200 మంది తెలంగాణవాసులు వారి జీవితాలను త్యాగం చేశారని వారిని అందరిని స్మరించుకొని వారి త్యాగాలను గుర్తు చేసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామని ఆయన తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే అజెండాతో తెలంగాణ




రాష్ట్ర వాదం గట్టిగా వినిపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని నేడు తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ యువత స్వయం సమృద్ధి సాధించడానికి కృషి చేస్తుందని తెలిపారు. స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించుకోవడం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కోశాధికారి శివప్రసన్న, అంధుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బాబా గౌడ్, వైస్ చైర్మన్ జీవన రావు, టి ఐ ప్రాజెక్టు మేనేజర్ బాలరాజు, ప్రమీల తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులు



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వివిధ ప్రాజెక్టులలో పని చేసే సిబ్బందిని సన్మానించారు. సన్మానం పొందిన వారిలో ఎన్. విమల, ఉపాధ్యాయురాలు, అన్విత కౌన్సిలర్, ఇంద్రాణి, ఉపాధ్యాయురాలు, రవిరాజ్ అవుట్ రీచ్ వర్కర్లు ఉన్నారు. అనంతరం స్నేహ సొసైటీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులైన ఎస్ జ్యోతి, పి రాజేశ్వరి, బాబా గౌడ్, జీవన్రావు, సిద్దయ్య, ప్రమీల, బాలరాజు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మానసిక దివ్యాంగుల పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, అందుల ప్రత్యేక పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, స్నేహ టి ఐ సిబ్బంది, హెచ్ఆర్జీలు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో పెట్టిన 12 అభివృద్ధి కార్యక్రమాలను అమలుపరుస్తాం

**హైదరాబాద్ సిటీ ఇంచార్జ్ (మన వెలుగు) జూన్ 02 :**
చిన్న క్రాంతి కాలనీ అభివృద్ధికి మేనిఫెస్టోలో పెట్టిన 12 అభివృద్ధి కార్యక్రమాలను అమలుపర్చడం కోసం నేను కృషి చేస్తామని చిన్న క్రాంతి కాలనీకి నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్షుడు బాపు రాజు అండ్ ప్యానెల్ తెలిపారు. ఆదివారం జరిగిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల చిన్న



క్రాంతి కాలనీ ఎన్నికలు కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ముగిసా యి. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా బాపురాజు, ప్రధాన కార్య దర్శిగా రాజేందర్ రెడ్డి, ట్రెజరర్ గా వీరమల్ల శివకుమార్ అధిక మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మా గెలుపుకు కృషి చేసిన నా ప్రతీ ఒక్క కాలనీ సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించే దిశగా అధికారులతో మాట్లాడి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా మన కాలనీలో ముఖ్యంగా ఉన్నటు వంటి రోడ్లు, డ్రైనేజీలు వివిధ సమస్యల విషయంలో అధికారులతో నాయకులతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు. మమ్మల్ని ఎన్నుకున్న కాలనీ వాసులకు మరో మారు ధన్యవాదాలు తెలిపారు. గెలుపొందిన కమిటీ సభ్యులను కాలనీవాసులు శాలువాలతో సత్కరించారు. అనంతరం బాణసంచా కాల్చి ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిన్న క్రాంతి కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జూన్ 02 :**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ జెండాను





ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం,అభివృద్ధి చెందడంలో రాష్టం కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. సమాజం ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని మరియు అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి, రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయి లో జిల్లాకు మంచి పేరు, కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని కోరారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం వద్ద పుష్పాంజలితో నివాళులు ఘటించారు. ఈ కార్య క్రమానికి అదనపు ఎస్పీ భీమ్ రావు,డిఎస్పి లు వెంకట రమణ, రఘు చందర్, రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, ఇన్స్పెక్టర్ లు ఆరిఫ్ అలీ ఖాన్, వేణు గోపాల్ , కృష్ణ రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది మరియు ఇతర సిబ్బంది

# మోసానికి పాల్పడి తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### - పోలీసు కమిషనర్ కు ఫిర్యాదు చేసిన హ్యూమన్ రైట్స్

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 02 :**
డబ్బులు ఇచ్చి కొనుగోలు చేసిన వ్యవసాయ భూమి విషయంలో మోసానికి పాల్పడి తప్పుడు ఫిర్యాదులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ సభ్యులు నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్యకు ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ నగరానికి చెందిన కాలేవర్ జ్యోతి అనే మహిళ తన తండ్రితో కలిసి డిచ్ పల్లి మండలం బీబీపూర్ తాండలో భూమి కలిగిన గారిపల్లి సుజాత నుంచి 2023 అక్టోబర్ 5న కొనుగోలు చేశారు. రూ.28 లక్షల డబ్బులు తిరిగి చెల్లించి సంబంధిత భూమిని రీరిజిస్ట్రేషన్ చేసుకోవాలనే ఒప్పందంతో భూమి కొనుగోలు జరిగింది. గతేడాది సెప్టెంబర్ 18నగారెపల్లి సుజాత, విఠల్ రాథోడ్ లు సంబంధిత భూమిని డిచ్ పల్లి మండలం కమలాపూర్ కు చెందిన మహిళకు విక్రయించేందుకు రూ.5 లక్షల



అడ్వాన్స్ తీసుకుని మోసం చేశారు. మొత్తం డబ్బులు చెల్లించి సంబంధిత భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోకుండా అధిక వడ్డీ వ్యాపారం చేస్తున్నారని తప్పుడు ఫిర్యాదులు చేశారని తెలిపారు. సంబంధిత భూమి వివాదంలో ఉందని ప్రచారం చేస్తున్న వారిపై అధిక వడ్డీ వ్యాపారం చేస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో కాలేవర్ సుజాత, రవీంధర్, హ్యూమన్ రైట్స్ సభ్యులు తేలు సరిత, పుప్పాల గీత, మోహన్ తదితరులున్నారు.

# అమరుల ప్రాణ త్యాగాల ఫలితంగానే తెలంగాణ ఏర్పాటు

### - సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 02 :**
సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ నగర కార్యదర్శి వై.ఓ మయ్యలు మాట్లాడుతూ విద్యార్థుల, యువకుల ప్రాణ త్యాగాల పునాదుల మీద తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యం అయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సిపిఐ పార్టీ పార్లమెంటు,అసెంబ్లీలతో పాటు ప్రజాక్షేత్రంలో కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు పోరాటం నిర్వహించిందని అన్నారు. నాటి పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యారని చెప్పారు. ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమంతో నాటి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబాలను గుర్తించి వారి వారసులకు ఉద్యోగ అవకాశాలు



ఇవ్వాలని కోరారు. మరియు ఉద్యమకారులకు తగిన ఉద్యోగాలు ఇచ్చి, పరిపాలన లో కూడా వారికి భాగస్వామ్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు హామీలను అమలు చేయాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు రఘురాం,సురేష్, అంజలి, ఆలీ ఇమ్రాన్, ఫిరోజ్, రాధకుమార్,కార్తీక్,భాను ప్రసాద్ పాల్గొన్నారు.

# మైనారిటీ లకు ఉచిత కట్టు మీషన్ ల పంపిణీ హర్షణీయం

**దౌల్తాబాద్ (మన వెలుగు )జూన్ 02 :**
వికారాబాద్ జిల్లా కొడంగల్ తాలుకాలో తిరుపతి రెడ్డి చేతుల మీదుగా మైనారిటీ లకు ఉచితంగా కట్టు మీషన్లు పంపిణీ చేశారు,తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దౌల్తాబాద్ గ్రామ మైనార్టీ మహిళలకు ప్రజా ప్రభుత్వం లో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ చేశారు కొడంగల్



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏ తిరుపతి రెడ్డి మరియు మండల నాయకుల సహకారంతో 36 కుట్టు మిషన్లు కొడంగల్ బసిరెడ్డి ఫంక్షన్ హాల్ లో 9:30 గంటలకు పంపిణీ చేశారు. తర్వాత పలు అభివృద్ధి కార్యక్రమలలో పాల్గొన్నారు

## టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**- ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 02 :**




రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని టీఎన్జీవో జిల్లా కార్యాలయావరణలో సోమవారం ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సుమన్ మాట్లాడుతూ తెలంగాణ తొలి,మలి ఉద్యమాలలో అసువులు బారిన అమరవీరుల త్యాగఫలమే నేడు జరుపుకుంటున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, కేంద్ర ఉపాధ్యక్షులు గైని గంగారం, కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ళ నాగరాజు, చిట్టి నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు అతిక్ అహ్మద్, కెపి సునీత, ప్రకాష్, కోశాధికారి దినేష్ బాబు, సంయుక్త కార్యదర్శి జాఫర్ హుస్సేన్, ఇందిర, టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ , టీఎన్జీవో సలహాదారులు వనమాల సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్, రాజేశ్వర్, శ్రీరాములు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- ఎంపిడిఓ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి డాక్టర్ బి కిరణ్**

**- విస్సం పల్లి తుమ్మల చెరువు తండాలో ఎంపిడిఓ ఎం.రామారావు జాతీయ జెండావిష్కరణ**

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 02 :**






మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో నీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల ప్రత్యేక అధికారి డాక్టర్ బి.కిరణ్ కుమార్,విస్సంపల్లీ, తుమ్మల చెరువు తండా గ్రామ పంచాయతీ లలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.రామారావు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లలో సంబంధింత గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు, ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ ,అంగన్వాడీ,సిబ్బంది గ్రామ ప్రజలు,వివిధ రాజకీయ పార్టీల ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 02 :**



నిజామాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వినాయక్నగర్లో గల అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. సాధించుకున్న తెలంగాణ ఎంతోమంది త్యాగధనుల త్యాగాల ఫలితమే అని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం కొరకు ప్రాణాలర్పించిన మహనీయుల బాటలో సాగి బంగారు తెలంగాణ నిర్మాణంలో బీసీ సంక్షేమ సంఘం ఎప్పుడు ముందుంటుందని ఈ సందర్భంగా తెలియజేసా రు. కానిస్టేబుల్ కిష్టయ్య నుండి కాసోజు శ్రీకాంత చారి వరకు బహుజన బిడ్డలు తెలంగాణ సాధనలో ముందుం డడం ఒక గర్వకారణమని ఈ విధంగా ఈ సందర్భంలో గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, మాడవేడి వినోద్ కుమార్, కొయ్యాడ శంకర్, శ్రీలత, విజయ్ బగ్గలి అజయ్, గంగాధర్, సాయి బసవ, సురేందర్, హనుమాండ్లు, సదానంద, శివ తదితరులు పాల్గొన్నారు.

## సోనియమ్మ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కొమిరెడ్డి విజయ్ అజాద్



**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 02 :**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ సోమవారం మెట్పల్లి లోని ఆయన నివాస పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకుల మధ్య తెలంగాణ కల సాకారం చేసిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతూ.. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలు జల్లి, ఆమె చిత్రపటానికి పాలభిషేకం చేశారు. అనంతరం పట్టణ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్ మాట్లాడారు. ఎన్నో పోరాటాలు, మరెన్నో ప్రాణ త్యాగాలు, అది తొలిదశ ఉద్యమమయితే నేమి, మలిదశ ఉద్యమమయితే నేమి, బతుకు కోసం, భాష కోసం అలుపెరగక సాగిన సుదీర్ఘ సమరంలో అవతరించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని కీర్తించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను మన్నించి తెలంగాణను ఇచ్చిన సోనియమ్మ గొప్పతనాన్ని రాష్ట్ర ప్రజలు మర్చిపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చిదుగు కృష్ణ, పెంట ప్రణయ్, కాజా అజీమ్, పొన్నాల ఎల్లేష్, పోల్కం శివ, విజయ్ పాటిల్, కృష్ణమూర్తి, బండి నాగరాజు, కంతి హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాపెల్లి గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**గొల్లపెల్లి (మన వెలుగు) జూన్ 02**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రాపల్లి గ్రామంలో సెక్రటరీ మరియు ఏఎంసి డైరెక్టర్ జలంధర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం మాట్లాడుతూ అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 1969 కంటే మొదటి దశ నుంచి 1200 మంది తెలంగాణ అమరవీరుల త్యాగపల పోరాటంతో 2014 జూన్ రెండున తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది, అని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బందులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులను మోసగిస్తున్న నిషిత ఇంటర్నేషనల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**- సీబీఎస్ఈ గుర్తింపు లేని నిషిత ఇంటర్నేషనల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి**

**- తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్ బిన్ అబూద్**

**నిజామాబాద్ ప్రతినిధి మనవెలుగు జూన్ 02 :**



సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) అనుమతులు లేకుండానే ఏడాది సీబీఎస్ఈ పేరిట తరగతులు నిర్వహిస్తున్న నిషిత ఇంటర్నేషనల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్ బిన్ అబూద్ కలెక్టరేట్ ఏవోకు ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లోని అమ్మ వెంచర్ లో ఏడాది కాలంగా నిషిత ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వహిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంబంధిత స్కూల్ కు సీబీఎస్ ఈ బోర్డు అనుమతి లేకున్నా కేవలం దరఖాస్తు చేసిన పత్రంతోనే తమకు అనుమతి ఉందని, సెలబస్ అమలు చేస్తున్నా మని, కర్యూలం ఫాలో అవుతున్నామని, ప్రజలను మోసం చేస్తున్నామన్నారు. ఏడాది కాలంగా సీబీఎస్ఈ పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల ఫీజులు వసూల్ చేశారని ఆరోపించారు. స్టేట్ బోర్డు అనుమతి ఉన్నప్పటికీ సీబీఎస్ఈ అనుమతి పేరిట విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసగిస్తున్న నిషిత ఇంటర్నేషనల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ లో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఫిర్యాదు చేశారు.

## సకలజనుల త్యాగాలతోనే తెలంగాణరాష్ట్రం,సకారమైంది

**- ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి,కనక దుర్గ**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 02 :**

తెలంగాణ భావావ్యాప్తి,దశబ్దాల ఉద్యమబాట, పోరాటం,

సకలజనుల త్యాగాలతోనే తెలంగాణరాష్ట్రం సకారమయిందని ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కనక దుర్గ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా జిల్లాకోర్టు ప్రాంగాణంలో ఆమె జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం న్యాయమూర్థులు న్యాయవాదులు, న్యాయసిబ్బం దిని ఉద్దేచించి మాట్లాడారు.తెలంగాణ సాధించుకోవడంతోనే సరిపో లేదని, దాదాపు రాష్ట్రాన్ని పన్నెండేళ్ల అభివృద్ధిని, ప్రగతిని సింహావలోకనం చేసునుని ముందడుగులు వేయాలని ఆమె పేర్కొన్నారు.ప్రజల ఆకాంక్షల మేరకు పాలన కొనసాగు తున్న మరిన్ని ప్రగతి పనులకు శ్రీకారం చుట్టుకోవలసిన అవశ్యకత ఉన్నదని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయవ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయని, జిల్లాల పెరుగుదలతో వికేంద్రికరణం విస్తరించి న్యాయార్థులకు న్యాయం మరింత చేరువ అయిందని జిల్లాజడ్జి కనక దుర్గ

తెలిపారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిళ్ల సాయరెడ్డి బార్ తరపున జాతీయ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జిలు గోపికృష్ణ, ఉపాధ్యాయ్, బార్ ప్రధాన కార్యదర్శి మాణిక్ రాజు ఉపాధ్యక్షుడు, దిలీప్ గవర్నమెంట్ ప్లీడర్ అమిదాల సుదర్శన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**- కలెక్టరేట్ లో డోర్నకల్ శాసన సభ్యులు**

**- ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ జెండా ఆవిష్కరణ**

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 02 :**





తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించు కొని, మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ హాజరై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం అనేక త్యాగాల ఫలితంగా ఏర్పడింది. ఉద్యమకారుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి, న్యాయం, సమానత్వం ఆధారంగా ముందుకు సాగుతోంది అని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ శ్రీ అద్వేత్ సింగ్ మాట్లాడుతూ..రాష్ట్ర అవతరణ అనంతరం జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్ట బడ్డాయి. ప్రజలందరికీ ప్రభుత్వ సేవలు చేరేలా పరిపాలన లో పారదర్శకతకు మేం ప్రాముఖ్యత ఇస్తున్నాం అని అన్నారు.జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రామనాథ్ కేకన్ గారు మాట్లాడుతూ..జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతోపాటు, యువతలో దేశభక్తి భావన పెంపొందించేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోంది అని తెలియజేశారు.ఈ వేడుకల్లో వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు వేదికను ఉత్సాహభరితంగా మార్చాయి.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దౌల్తాబాద్ (మన వెలుగు) జూన్ 02 :**

వికారాబాద్ జిల్లా కొడంగల్ తాలూకా దౌల్తాబాద్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చాలామంది నాయకులు మరియు గ్రామ ప్రజలు జెండా ఎగరవేసి తన యొక్క ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు 1969 నుంచి 2014 వరకు ఎంతోమంది బలిదానాలు ఉద్యమాలు మరియు సమ్మెలు బందులు ఎన్నో కార్యక్రమాలు చేసి సీమాంధ్ర పాలకులకు వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమం చేసి జూన్ రెండున సాకారమైంది అని అన్నారు.ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎమ్మార్వో ఆఫీస్ వద్ద పిఏసిఎస్ సహకార సంఘం దగ్గర గ్రామ పంచాయతీ దగ్గర జాతీయ జెండా ఎగరవేసి ఈ ఉద్యమంలో అమరులైన వారిని స్మరించుకున్నారు.అగ్రికల్చర్ అధికారులు రైతులకు జీనుగా విత్తనాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విజయపథం ముందుకు వెళు
ుంది అన్నారు. ఆనాడు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.బంగారు తెలంగాణ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ గా మార్చారని అపాపం బిఆర్ఎస్ పార్టీ కే చెందుతుంది అని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం విజయపథం లో ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా ముందుకు సాగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో బోడి వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ దస్తప్ప, పంచాయతీ కార్యదర్శి, వీరన్న సార్, వొలిగిరి మహిపాల్, శివరాం సింగ్, పరిశుద్య కార్మికులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల (మన వెలుగు) జూన్ 02 :**




జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (జూన్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని శాంతి భద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# ఎంత నెగెటివ్ ప్రచారం చేస్తారో చేయండి..

## – ధనుష్ పవర్‌ఫుల్ స్పీచ్



'కుబేర'తో బాక్సాఫీసు వద్ద సందడి చేసేందుకు సిద్ధమయ్యారు నటుడు ధనుష్ ఆయన, నాగార్జున కలిసి నటించిన చిత్రం 'కుబేర' . ఈ పాన్ ఇండియా చిత్రాన్ని శేఖర్ కమ్ముల తెరకెక్కించారు. రష్మిక కథానాయికగా నటించారు. ఇది జూన్ 20న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా తాజాగా చెన్నైలో ఆడియో లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఇందులో ధనుష్ పవర్‌ఫుల్ స్పీచ్‌తో అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు."నేనెప్పుడు నా బెస్ట్ ఇవ్వడానికే ప్రయత్నం చేస్తుంటాను. నాపై, నా సినిమాలపై ఎంత నెగెటివ్ ప్రచారం చేస్తారో చేసుకోండి. నా సినిమాల విడుదలకు ముందు నెలకు రెండుసార్లు ఏదోఒక విషయంలో కుట్రలు చేస్తూనే ఉంటారు. అయినా మీరేం చేయలేరు. ఎందుకంటే నా అభిమానులు ఎప్పుడూ నాతో ఉన్నారు. ఇలాంటి సర్కస్‌లు మానుకోండి. ఇక్కడ ఉన్నవారంతా నా అభిమానులు మాత్రమే కాదు.. వీరంతా 23 సంవత్సరాలుగా నా వెంటే ఉంటున్నారు. మీరెంత నెగెటివి ప్రచారం చేసినా వీరంతా ఎప్పటికీ నాతోనే ఉంటారు" అని ధనుష్ పవర్‌ఫుల్ స్పీచ్‌తో అదరగొట్టారు.ఇక అభిమానులను ఉద్దేశిస్తూ సంతోషం ఎప్పుడూ మనలోనే ఉంటుందని దాన్ని బయట వెతుక్కోవద్దని సూచించారు. "ఆనందంగా జీవించాలని మనం బలంగా కోరుకోవాలి. అది మనలోనే.. మనతోనే ఉంటుంది. నా వరకూ నేను మంచి భోజనం చేసి సంతోషిస్తాను. అదే నాకు ఆనందం. మన సంతోషానికి మించింది ఏమీ ఉండదు" అని తెలిపారు.ఇక ఇదే ఈవెంట్‌లో దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. ధనుష్ నటనపై ప్రశంసలు కురిపించారు. 'కుబేర'లో ఈ పాత్ర ధనుష్ కాకుండా మరెవ్వరూ చేయలేరన్నారు. అద్భుతంగా నటించారని.. నేషనల్ అవార్డు కచ్చితంగా వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అలాగే ధనుష్ దర్శకత్వంలో నటించాలనుందని నాగార్జున అన్నారు. అతను గొప్ప నటుడని ప్రశంసించారు. ఇంత గొప్ప చిత్రంలో భాగమైనందుకు ఎంతో గర్వంగా ఉందని రష్మిక తెలిపారు. ఈ కథ తనకెంతో నచ్చిందన్నారు.

# 'జటాధర' పూర్తయ్యింది




'జటాధర'తో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు సుధీర్‌బాబు. ఆయన హీరోగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వెంకట్ కల్యాణ్ తెరకెక్కిస్తున్నారు. ప్రేరణ అరోరా, శివన్ నారంగ్, అరుణ అగర్వాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సోనాక్షి సిన్హా కథానాయిక. ఈ సినిమా చిత్రీకరణ పూర్తి చేసుకున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ మేరకు ఇటీవల కృష్ణ జయంతి సందర్భంగా ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేసి.. ఈ విషయాన్ని పంచుకుంది. "ఇది ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న సూపర్ నేచురల్ థ్రిల్లర్. విజువల్ ఎఫెక్ట్స్‌కు ఎంతో ప్రాధాన్యముంది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి" అని చిత్ర వర్గాలు తెలిపాయి.

# మరో హారర్ చిత్రంలో నుస్రత్?



'సింగమ్', 'సూర్యవంశీ' లాంటి యాక్షన్ చిత్రాలతో మెప్పించిన బాలీవుడ్ దర్శకుడు రోహిత్ శెట్టి. ఇప్పుడాయన రూటు మార్చి ఓ హారర్ సినిమాతో ప్రేక్షకులను భయపెట్టడానికి సన్నద్ధమవుతున్నారు. రోహిత్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నాయిక నుస్రత్ భరుచా ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. "ప్రస్తుతం సినీప్రియులు ఎక్కువగా హారర్ సినిమాలపై ఆసక్తి చూపుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని నుస్రత్‌తో ఓ హారర్ ప్రాజెక్టును సిద్ధం చేశారు రోహిత్ శెట్టి. దీనికి ఇ నివాస్ దర్శకత్వం వహించనున్నారు. ఈ ఏడాది ఆఖర్లో సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా అతీంద్రియ శక్తులతో పోరాడుతూ ఓ స్త్రీ చుట్టూ తిరుగుతుంది. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నార"ని రోహిత్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇటీవలే 'ఛోరి 2'తో ప్రేక్షకుల్ని పలకరించింది నుస్రత్.

# నేను చప్పట్లు కొట్టలేదు..

## కన్నడ కోసం నా ప్రాణమిస్తా: శివరాజ్ కుమార్

ఇటీవల జరిగిన 'థగ్ లైఫ్' ఈవెంట్‌లో కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. అయితే అదే ఈవెంట్‌లో కమల్ హాసన్ కన్నడ భాష గురించి మాట్లాడే సమయంలో ఆ వ్యాఖ్యలకు శివరాజ్ కుమార్ చప్పట్లు కొట్టారంటూ కొన్ని కథనాలు వచ్చాయి. తాజాగా దీనిపై ఆయన క్లారిటీ ఇచ్చారు. తాను ఆ సమయంలో చప్పట్లు కొట్టలేదని స్పష్టం చేశారు.తమిళం నుంచి కన్నడ పుట్టిందంటూ కమల్ కామెంట్ చేసినప్పుడు శివరాజ్ చప్పట్లు కొడుతున్నట్లు చూపించారు. దీంతో ఆయన ఆ కామెంట్స్‌ను ప్రోత్సహిస్తున్నారని కొందరు



ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీని గురించి తాజాగా శివరాజ్ మాట్లాడుతూ.. "అన్ని భాషలు ముఖ్యమైనవే. కానీ, నా మాతృభాష కన్నడకే ప్రాధాన్యం ఇస్తాను. దాంట్లో ఎలాంటి సందేహం లేదు. నేను ఇంతకుముందు కూడా ఇదే చెప్పాను. కన్నడ కోసం నా ప్రాణమైనా ఇస్తాను. కానీ, నేను ఈ విషయం గురించి చెప్పకూడదు (కమల్ హాసన్ క్షమాపణలు చెప్పాలి అని). ఎందుకంటే ఆయన చాలా సీనియర్ నటుడు. నేను ఆయనకు వీరాభిమానిని. ఇక ఆ ఈవెంట్‌లో ఏం జరిగిందో నాకు అర్థం కాలేదు. ఆ వ్యాఖ్యల సమయంలో చప్పట్లు కొడుతున్నట్లు చూపించారు. నేను అప్పుడు క్లాప్స్ కొట్టలేదు. వేరే స్పీచ్ సమయంలో కొట్టాను. అది ఎడిటింగ్‌లో అలా వచ్చింది" అని చెప్పారు.భారీ స్థాయిలో రూపొందిన 'థగ్ లైఫ్' జూన్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో కర్ణాటకలో ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగింది. అందులో తాను చేసిన కామెంట్స్‌పై కమల్ హాసన్ ఇప్పటికే వివరణ ఇచ్చారు. ప్రేమతోనే చేశానని అన్నారు. ప్రేమ ఎన్నడూ క్షమాపణ చెప్పదన్నారు. భాష చరిత్ర గురించి ఎంతోమంది చరిత్రకారులు తనకు చెప్పారని, తన వ్యాఖ్యల్లో మరో ఉద్దేశం లేదన్నారు. అయితే, భాష గురించి మాట్లాడే అర్హత రాజకీయ నాయకులకు లేదని, ఇది తనకు కూడా వర్తిస్తుందన్నారు. ఈనేపథ్యంలో కర్ణాటకలో ఈ సినిమా రిలీజ్ ప్రశ్నార్థకంగా మారింది.



# నటుడిగానే చనిపోవాలనుకుంటున్నా!

వైవిధ్యమైన కథలు, పాత్రలతో మూడు దశాబ్దాలకు పైగా చిత్రసీమను ఏలుతున్నారు బాలీవుడ్ అగ్రకథానాయకుడు ఆమిర్ ఖాన్ . త్వరలో ఈయన 'సితారే జమీన్ పర్' సినిమాతో తెరపైకి రాబోతున్నారు. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమిర్ నటుడిగానే చనిపోవాలనుకుంటున్నా అంటూ కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం నేను నటించిన 'సితారే జమీన్ పర్' మీదనే నా దృష్టంతా ఉంది. ఇది విడుదలైన వెంటనే నా కలల ప్రాజెక్టు 'మహాభారతం'ను పట్టాలెక్కించడానికి సన్నాహాలు మొదలు పెడతా. ఎన్నో ఏళ్ల నుంచి ఈ కథతో ప్రయాణం చేస్తున్నా. వెండితెరపై దీనిని ప్రేక్షకులకు అద్భుతంగా చూపించాలని కలలు కంటున్నా. అయితే ఈ సినిమా తర్వాత నటుడిగా చేయడానికి ఇక ఏమీ లేదనే భావన నాకు కలుగుతుందనుకుంటున్నా. ఒక నటుడిగానే నాకు చనిపోవాలని ఉంద"ని చెప్పుకొచ్చారు.

# సీటు అంచున కూర్చోబెట్టే 'నికితా రాయ్'

'రత్నంలా మెరిసే ఈ ఫరీదాన్ ఓ మాయజాలం' అంటూ గతేడాది 'హీరామండీ' వెబ్‌సిరీస్‌తో ఓటీటీ వేదికగా అలరించింది బాలీవుడ్ తార సోనాక్షి సిన్హా. వైవిధ్యమైన కథలతో ప్రయాణిస్తున్న ఈమె సందడి వెండితెరపై కనిపించక మూడేళ్లు కావొస్తుంది. ఇప్పుడా లోటును తీర్చడానికి 'నికితా రాయ్' చిత్రంతో సన్నద్ధమవుతోంది. సోనాక్షి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని ఖుష్ ఎన్ సిన్హా తెరకెక్కిస్తున్నారు. అర్జున్ రాంపాల్, పరేశ్ రావల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని తెలుపుతూ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్టర్‌ను పంచుకుంది చిత్రబృందం. "సీటు అంచున కూర్చోబెట్టే థ్రిల్లర్ 'నికితా రాయ్'.. జూన్ 27న మీ ముందుకు రాబోతుంద"ని వ్యాఖ్యల్ని జోడించింది. ఈ సైకలాజికల్ థ్రిల్లర్‌లో టైటిల్ పాత్రలో కనిపించనుంది సోనాక్షి. నిక్కీ భగ్నాని ఫిల్మ్స్ నిర్మిస్తుంది.



# హిట్ మూవీ సీక్వెల్.. ఆఫర్ నేనే వదులుకున్నా: ఇలియానా



ఒకానొక సమయంలో దక్షిణాదిలో స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుని అనంతరం బాలీవుడ్‌లో పలు సినిమాల్లో యాక్ట్ చేశారు నటి ఇలియానా . గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉంటోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో ముచ్చటించారు. నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు బదులిచ్చారు. ఇందులో భాగంగా ఓ నెటిజన్.. ఆమె నటించిన ఓ హిట్ మూవీ సీక్వెల్ గురించి ప్రశ్నించాడు. దానిపై ఆమె స్పందించారు. సీక్వెల్‌లో నటించే అవకాశం తొలుత తనకే వచ్చిందని.. కాకపోతే తానే దానిని వదులుకోవాల్సి వచ్చిందని వెల్లడించారు."మేడమ్.. 'రైడ్ 2' సినిమాలో మీరెందుకు నటించలేదు? మీ కమ్‌బ్యాక్ ఎప్పుడు ఉంటుంది?" అని నెటిజన్ అడగ్గా.. "సినిమాలను నేనెంతో మిస్ అవుతున్నా. నాక్కూడా ఆ సినిమాలో భాగం కావాలనిపించింది. 'రైడ్' నాకెంతో ప్రత్యేకమైన చిత్రం. మాలిని పాత్రలో మరోసారి ఒదిగిపోవాలనుకున్నా. మా దర్శకుడు రాజ్‌కుమార్ గుప్తా, నటుడు అజయ్ దేవ్‌గణ్‌తో కలిసి వర్క్ చేయాలని నాక్కూడా ఉంది. నిజం చెప్పాలంటే, సీక్వెల్ తెరకెక్కించాలనుకున్నప్పుడు టీమ్ నన్ను సంప్రదించింది. మళ్లీ యాక్ట్ చేయమని అడిగింది. కాకపోతే, అదే సమయంలో నాకు బాబు పుట్టాడు. దానివల్ల నా ప్రాధాన్యతలు మారిపోయాయి. 'రైడ్ 2' ప్రమోషన్స్‌లో వాణి కపూర్ ఎంతో యాక్టివ్‌గా పాల్గొన్నారు. ఈ పాత్రకు ఆమె కూడా ప్రత్యేకతను తీసుకువచ్చే ఉంటుందని నమ్ముతున్నా" అని ఇలియానా చెప్పారు. "భవిష్యత్తులో సినిమాల్లోకి వచ్చే అవకాశం ఉందా?" అని మరో నెటిజన్ ప్రశ్నించగా.. తప్పకుండా వస్తానని బదులిచ్చారు.2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తితో ఇలియానా వివాహం జరిగింది. అదే ఏడాది ఒక బాబుకు ఆమె జన్మనిచ్చారు. "గర్భం ధరించాకా పనిచేయాలనుకున్నా.. కానీ ఈ సమయంలో తలెత్తిన కొన్ని ఆరోగ్య సమస్యల కారణంగా ఇంటికే పరిమితమవ్వాల్సి వచ్చింది. ఈ ప్రతికూల పరిస్థితుల్లో మా అమ్మ, నా భర్త మైఖేల్ నాకు అండగా నిలిచారు. ఈ సమస్యల నుంచి బయటపడే ధైర్యాన్ని నాలో నింపారు" అని గతంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. అజయ్ దేవ్‌గణ్ - ఇలియానా జంటగా నటించిన 'రైడ్' 2018లో విడుదలై విజయాన్ని అందుకుంది. దీనికి సీక్వెల్‌గా నిర్మించిన 'రైడ్ 2' మే ఆరంభంలో విడుదలైంది